# కాత్యాయనీ దేవీగా దుర్గామాత

## భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



జగిత్యాల టౌన్ : సరస్వతీ పూజ చేయిస్తున్న పూజారులు



మారుతీ నగర్: త్రిశక్తీ ఆలయంలో సామూహిక కుంకుమార్చన..

ధర్మపురి, అక్టోబర్ 20: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగ ంగా ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల్లో శుక్రవారం పండితులు మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారు కాత్యాయనీ మాత రూపంలో దర్శనమిచ్చారు. ఆకుపచ్చ రంగు చీరలో, మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. మూల నక్షత్రం సందర్భంగా సరస్వతీ పూజ, పుస్తక పూజ నిర్వహించారు. భక్తులు, విద్యార్థులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

### గరుడ వాహనంపై ఊరేగింపు సేవ..

దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామివారల ఉత్సవమూర్తులను గరుడ వాహనం పై ఉంచి పట్టణ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రామలింగేశ్వరాలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ఇనగంటి రమ–వెంకటేశ్వరరావు, గందె పద్మ–శ్రీనివాస్, అక్కెనపల్లి సురేందర్, వీరవేని కొమురయ్య, చుక్క రవి, స్తంభంకాడి మహేశ్, గునిశెట్టి రవీందర్, వేముల నరేశ్, పల్లెర్ల సురేందర్, రాజమౌళి, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, వేదపారాయణాదారులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సీహెచ్ రమణయ్య, అర్చకులు ద్యావళ్ల విశ్వనాథశర్మ, బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్‌శర్మ పాల్గొన్నారు.

### నవదుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో..

నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూటీటీడీ కల్యాణ మండపంలో అమ్మవారి నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారు కాత్యాయిని రూపంలో దర్శనమిచ్చింది. అమ్మవారి ఎదుట పుస్తకాలను ఉంచి పూజించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, అక్టోబర్ 20: జిల్లా కేంద్రంలోని శ్రీభక్త మార్కండేయ, అష్టలక్ష్మి దేవాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల్లో అమ్మవారు సరస్వతీ దేవీగా దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో మండప నిర్వాహకులు చిన్నారులకు సరస్వతీ పూజ, అక్షరాభ్యాసం చేయించి నోట్ పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందించారు. మహిళలు భారీ సంఖ్యలో అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పొలాసలో లలితామాత సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపంలో విద్యార్థులతో సామూహిక సరస్వతీ పూజ, మాతలతో నిత్య పూజ, కుంకుమార్చన జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్‌పర్సన్ చెల్లం స్వరూప–సత్తయ్య, ట్రస్ట్ సభ్యులు, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మారుతీనగర్, అక్టోబర్ 20: పట్టణంలోని త్రిశక్తీ ఆలయంలో సుమారు 300 మంది మహిళలు సామూహిక కుంకుమార్చనలు, అక్షరాభ్యాసం, పంచామృతాభిషేకాలు, తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా పట్టణంలోని దుబ్బవాడలో పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఎమ్మె ల్యే సతీమణి సరోజ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమాల్లో త్రిశక్తీ ఆలయ కమిటీ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, గుజ్జెటి శ్రీనివాస్, నాగరాజు, గుంటుక శ్యాం, భానుమూర్తి, శివా జీ, శివ, భాస్కర్, అమరేందర్, ఒజ్జెల శ్రీనివాస్, జెట్టి న రేందర్, గడిపెల్లి రాజు, నగేశ్, శ్రీనివాస్, లక్ష్మణ్, గోపాల్, అరుణ్‌గౌడ్, కిశోర్‌గౌడ్, ఆర్యవైశ్య, త్రి శక్తీ ఆలయ కమిటీ సభ్యులు, ఆయా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, అక్టోబర్ 20: తుర్తి గ్రామంలోని దుర్గాదేవీ మండపం వద్ద శుక్రవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవీ మండపం వద్ద నిర్వాహకులు బాపురెడ్డిని శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఆయన వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఉమ్మడి శ్రీనివాస్, గోపు శ్రీనివాస్, చీటి విద్యాసాగర్‌రావు, లౌడ్యా దేవదాస్, పుర్రె గంగ నర్సయ్య, రాజేందర్, గణేశ్, అర్జున్, నరేశ్, రాహుల్ పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 20: కుస్తాపూర్, రత్నాపూర్, దాంరాజ్‌పల్లి, ముత్యంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుంకుమపూజలు, బోనాల సమర్పణ, అన్నదానం, సరస్వతీ పూజలు తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20: అమ్మక్కపేటలో దుర్గాదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూల నక్షత్రం పురస్కరించుకొని దుర్గాదేవీ సరస్వతీ అవతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు మఠం మల్లికార్జునస్వామి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వేములకుర్తిలో అన్నదానం, ఇబ్రహీంపట్నం పాతబస్టాండ్‌లోని దుర్గాదేవి మండపంలో అమ్మవారు సరస్వతీ దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా పిల్లలకు పెద్ద ఎత్తున అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, ఆయా గ్రామాల సర్పంచులు నేమూరి లత, సుద్దాల దివ్యవాణి, సున్నం నవ్యశ్రీ, భక్తులు పాల్గొన్నారు.

కథలాపూర్, అక్టోబర్ 20: చింతకుంట, సిరికొండ గ్రామాల్లో మహిళలు బోనాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకుడు వినోద్, మహిళలు, యువకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, అక్టోబర్ 20: మాదాపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ శుక్రవారం భక్తులకు సరస్వతీ మాత అవతారంలో దర్శనమిచ్చారు. కాగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించి, నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘం అధ్యక్షులు, ఆదర్శ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 20: వెల్లుల్ల శివారు దసరా గుట్టపై గల ప్రహ్లాద సహిత లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో సరస్వతీ హోమం, చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. వెల్లుల్ల కచీర్ వద్ద గల దుర్గా మండపం వద్ద చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం జరిపి, భక్తులకు అన్నదానం చేశారు. రాజేశ్వర్‌రావుపేటలో దుర్గా మండప నిర్వాహకులు అన్నదానం చేశారు.

సారంగాపూర్, అక్టోబర్ 20: పెంబట్ల దుబ్బ రాజన్న ఆలయంలో, రేచపల్లి గ్రామంలోని శివరామాంజనేయ ఆలయం, సారంగాపూర్‌లోని సీతారామచంద్ర ఆలయం, లక్ష్మీదేవిపల్లి, లచ్చక్కపేట, బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్, నర్సింహులపల్లి, తుంగూర్, కండ్లపల్లి, మంగెళ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసి దుర్గాదేవి మండపాల్లో అమ్మవారికి దీక్షాపరులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు, నాయకులు, దీక్షాపరులు, మ హిళలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 20: చెర్లపల్లిలో దుర్గామాత శుక్రవారం సరస్వతీ అమ్మవారు రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని మొక్కులు చెల్లించుకునానరు. అర్చకులు అమ్మవారికి హారతి ఇచ్చారు. కార్యక్రమం లో మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.



మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు

## ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారా..?

### గొడవలు సృష్టించే కుట్ర జరుగుతున్నది

### సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు

కొడిమ్యాల, అక్టోబర్ 20: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన బొడిగ శోభ ఇన్నేళ్లు ఎక్కడ పోయారని, ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారా అని కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు అన్నారు. ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించడానికే వస్తున్నారని విమర్శించారు. చెప్యాల గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యులు శుక్రవారం సమావేశం నిర్వహించుకున్నారు. ఎన్నికల ప్రచారానికి విండో చైర్మన్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీతో అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా రాజనర్సింగరావు మాట్లాడుతున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ అక్కడికి చేరుకొని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించాటాడాకే తమ వద్దకు వచ్చారని, తాము ప్రచారం చేస్తుండగా మధ్యలో వచ్చి ఇబ్బంది పెట్టడం సరి కాదని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉట్కూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ఉట్కూరి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ గుంటి ఎల్లయ్య, నాయకుడు బరిగె మల్లయ్యతోపాటు తదితరులున్నారు.

## మెట్‌పల్లిలో నగదు పట్టివేత



పట్టుకున్న నగదును చూపుతున్న పోలీసులు

మారుతీనగర్, అక్టోబర్ 20: పట్టణంలోని పాత బస్టాండ్‌లో వాహనాలను తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2,70,000 నగదును పోలీసులు సీజ్ చేశారు. పట్టుకున్న నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగిస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవులు తెలిపారు.

## వెంకన్నకు మహాక్షీరాభిషేకం..



వేంకటేశ్వరస్వామివారికి పూజలు నిర్వహిస్తున్న పండితుడు

ధర్మపురి, అక్టోబర్ 19: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆలయంలో స్వామివారికి శుక్రవారం మహాక్షీరాభిషేకం కార్యక్రమాన్ని పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, సుదర్శన హోమం చేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యుడు ఇందారపు రామన్న తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా రథోత్సవం

పెగడపల్లి, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ, భవానీ దీక్షా స్వాములు, భక్తుల ఆధ్వర్యంలో దుర్గామాత రథోత్సవం ఘనంగా నిర్వహించారు. దుర్గామాత ఉత్సవమూర్తిని రథంలో ప్రతిష్ఠించి, జై భవానీ అనే నామస్మరణతో రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. గండ్ర వెంకట్రావు–రమాదేవి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. దీంతో పాటు నందగిరి, నంచర్ల, బతికపల్లి, రాజారాంపల్లి, కీచులాటపల్లి, ఆరవల్లి గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించగా, ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MITTAPELLI THIRUPATHI, S/o. Malla Reddy, R/o. 5-2, Pathipaka, Dharmaram, Peddapalli, TS. Changed My Name as MITTAPELLI THIRUPATHI REDDY, S/o. Malla Reddy.
NT-320790

CHANGE OF NAME

I, AMBALA SANTHOSHA (New Name), previously called A. SANTOSHINI (Old Name), and resident of H.No. 2-186, Godisala Village, V Saidapur Mandal, Karimnagar Dist.- 505 468, Telangana State, India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194